

# అనుమతులు లేకుండానే గోశాల నిర్వహణ.. నిబంధనలకు విరుద్ధం

● శ్రీశ్రీశ్రీ వారాహి సేవా ట్రస్ట్ గోశాల రికార్డులను పరిశీలించిన డీపీఓ శంకర్ నాయక్

● ఎంపీఓ హిందుజతో కలిసి తనిఖీ.. పంచాయతీ ఎన్ఓసీ వెంటనే రద్దు చేయాలని ఆదేశం

**చింతపల్లి, జూలై 10 (నేటి దర్శిని):** చింతపల్లి మండలం బాలాజీ తండాలోని శ్రీశ్రీశ్రీ వారాహి సేవా ట్రస్ట్ గోశాలను జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) శంకర్ నాయక్, ఎంపీఓ హిందుజతో కలిసి శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. గోశాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసిన అధికారులు పలు లోపాలను గుర్తించినట్లు తెలిపారు.
ఈ సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ, గోశాల నిర్వహణకు గ్రామపంచాయతీ నుంచి ఎలాంటి చట్టబద్ధమైన అనుమతులు లేవని, ప్రస్తుతం గోశాల నిబంధనలకు విరుద్ధంగా నడుస్తోందని స్పష్టం చేశారు. గోశాల నిర్వహించాలంటే ముందుగా సంబంధిత పశుసంవర్ధక శాఖ (వెటర్నరీ) నుంచి అనుమతులు పొందడంతో పాటు, డీటీసీపీ (ఱుడా) నిబంధనల ప్రకారం అవసరమైన అనుమతులు, నాలా కనెక్షన్, ఇతర మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.
గోశాలలో ఉన్న ఆవులు, లేగదూడలు, కోడెదూడలు తదితర పశువుల పూర్తి వివరాలతో రికార్డులు నిర్వహించాలని, పశువులకు సరిపడా పచ్చిగడ్డి, మేత, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని, వాటి సంరక్షణ, పరిశుభ్రత, పేడ తొలగింపు కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. చిన్న దూడలు, ఆవులు, ఎద్దులకు వేర్వేరు షెడ్లు ఏర్పాటు చేసి, పశువుల సంరక్షణకు సంబంధించిన అన్ని రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. గోశాల పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నట్లు గుర్తించామని డీపీఓ శంకర్ నాయక్ తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి జారీ చేసిన ఎన్ఓసీ (చీూజ)ను వెంటనే రద్దు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అన్ని అనుమతులు పొందిన తర్వాతే గోశాల నిర్వహించాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

● ఎస్ హెచ్ఓ వెంకటేశ్వర్లు



**ఆమనగల్లు,జులై10(నేటి దర్శిని):** మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఆమనగల్లు ఎస్ హెచ్ఓ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.శుక్రవారం ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్హెచ్ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన,ఉజ్వలమైన బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులతో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం 1908 హెల్ప్ లైన్ వివరాల కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, లెక్చరర్లు,విద్యార్థిని, విద్యార్థులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దిగ్విజయంతంగా ముగిసిన మెగా ఉచిత వైద్య శిబిరం

● ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి





**మిడ్జిల్, జులై 10, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** ఉర్కొండ మండల కేంద్రంలో శుక్రవారం ప్రధాన రహదారి జడ్చర్ల కోదాడ హైవే సమీపంలో స్థానిక సర్పంచ్ మేకల మంజుల శ్రీనివాస్ రాష్ట్ర భాజపా నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది దీర్ఘకాలిక రోగాలు ఉన్నవారు, చక్కెర వ్యాధి, బిపి,వృద్ధులు వయోజనులు పాల్గొని వివిధ రకాల పరీక్షలు చేయించుకొని ఉచితం మందులు సలహాలు స్వీకరించడం జరిగింది.పేదల పాలిట ఉచిత మెగా వైద్య శిబిరం పయనీర్ దవఖాన ఆదుకుంది. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో కోరుకొండ మండలం సమీప ప్రాంతాలకు చెందిన రోగులు 350 నుంచి 400 మంది వరకు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్లు హాస్పిటల్ ఎండి డాక్టర్ వంశీధర్ రెడ్డి,డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి డయాబెటిస్ నిపుణులు,దవాఖాన జనరల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,డాక్టర్,మౌన్య,డాక్టర్ రంజిత్, శ్రీనివాస్,ప్రకాష్,ముత్యాల్,కుమార్,బాలకృష్ణ, తదితరులు పాల్గొనడం జరిగింది...

# విద్యాసంస్థల బంద్ విజయవంతం






● విద్యా సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**చింతపల్లి, జూలై 10 (నేటి దర్శిని):** రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు చింతపల్లి మండల కేంద్రంలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. మండల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో బంద్ నిర్వహించి విద్యా సమస్యల పరిష్కారాన్ని కోరుతూ నిరసన చేపట్టారు.
ఈ సందర్భంగా దేవరకొండ డివిజన్ విద్యార్థి సంఘం నిర్వాహక కార్యదర్శి షేక్ షంషుద్దీన్ మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు.అంతేకాకుండా ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు తిరిగి చెల్లింపు నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక వసతులు కల్పించి తగిన నిధులు మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న మెస్, ఇతర నిర్వహణ ఖర్చులను విడుదల చేయాలని కోరారు.
అద్దె భవనాల్లో కొనసాగుతున్న వసతి గృహాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని, గురుకుల విద్యాసంస్థల్లో అమలు చేస్తున్న అశాస్త్రీయ సమయ విధానాన్ని సవరించాలని, ఉత్తమ అందుబాటు పథకం కింద పెండింగ్ బకాయిలను చెల్లించాలని కోరారు. ఎయిడెడ్ పాఠశాలలకు పెండింగ్ నిధులు విడుదల చేయడంతో పాటు విద్యార్థులకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో ఉచిత ప్రయాణ పాసులు ఇవ్వాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్, అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జాతీయ విద్యా విధానాన్ని తెలంగాణలో అమలు చేయకుండా రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యార్థి సంఘం నాయకులు పెనిమిల్లి శివ, జావిద్, మహేష్, చిన్న కోటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సర్ ను ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకోవాలి

● ప్రముఖ సంఘ సేవకులు, కౌన్సిలర్ పాపిశెట్టి రాము



**ఆమనగల్లు,జులై10(నేటి దర్శిని):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని మున్సిపాలిటీ ప్రజలు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ సంఘ సేవకులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు,కౌన్సిలర్ పాపిశెట్టి రాము ఓటర్లకు పిలుపునిచ్చారు.ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని,దానిని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు.అర్హులైన ప్రతి వ్యక్తి తమ పేరు ఓటరు జాబితాలో నమోదు అయిందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని,పేరు లేకపోతే వెంటనే నమోదు చేసుకోవాలని,వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే సరిదిద్దుకునేందుకు సర్ ద్వారా ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని యువత,మహిళలు, వృద్ధులు,కొత్తగా 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ఓటర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు.ఓటరు జాబితాలో సరైన వివరాలు నమోదు కావడం వల్ల ఎన్నికల సమయంలో ఏలాంటి ఇబ్బందులు తలెత్తవని చెప్పారు.ప్రజలు ఆధార్ గుర్తింపు,నివాస ధ్రువీకరణ వంటి అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకుని బిఎల్ఓ లను సంప్రదించి దరఖాస్తులను సక్రమంగా సమర్పించాలని సూచించారు.సర్ ప్రక్రియలో అధికారులు,బిఎల్ఓ లకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని,వదంతులు లేదా తప్పుడు ప్రచారాలను నమ్మకుండా ఎన్నికల సంఘం విడుదల చేసే అధికారిక సమాచారాన్ని విశ్వసించాలని పాపిశెట్టి రాము అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి అర్హుడి ఓటు ఎంతో కీలకమని,ఒక్క అర్హుడు పేరు కూడా ఓటరు జాబితాలో మిగలకుండా అందరూ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆపిశెట్టి రాము విజ్ఞప్తి చేశారు.

# సర్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**హయత్‌నగర్, జులై 10 (నేటి దర్శిని):** భారత ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని హయత్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శుక్రవారం భారతీయ జనతా పార్టీ బూత్ ఏజెంట్లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా హయత్‌నగర్ వార్డు కార్యాలయం, రంగనాయకుల గుట్ట, ఆటో సాయినగర్ కమిటీ హాల్‌తో పాటు డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న సర్ ప్రక్రియను సందర్శించి, ఓటరు నమోదు, పత్రాల పరిశీలన, ప్రజలకు అందుతున్న సేవలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ద్వారా అర్హులైన



ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు కావడంతో పాటు అనర్హుల పేర్లు తొలగించబడతాయని, తద్వారా ఓటరు జాబితా మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందుతుందని తెలిపారు. కార్యక్రమం అమలులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అవసరమైన పత్రాలు, నమోదు విధానంపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి అర్హుడైన ఓటరు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తన వివరాలను పరిశీలించి, అవసరమైతే సవరణలు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్న ఆయన, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా భారతీయ జనతా పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు గంగాని శ్రీనివాస్, నాయకులు ఎర్ర శ్రీకాంత్ కురుమ, ఎర్ర ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

